Regd. No. H.NL. 18

ఏడు ప్రతి 60 పైసలు

19-6-1981 శుక్రవారం

రామా స్టీల్ ట్రేడర్స్
[హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు]
చిన్నా బోలెల్‌వద్ద - నెల్లూరు-3.
ఫోన్: 2017, 2108 . రెసి 1214

మావద్ద బార్‌స్టీల్, రౌండ్లు, యాంగ్లర్లు, పట్టాలు మరియు అన్ని రకముల ఇనుప సామానులు హోల్‌సేలుగా సరసమైన ధరలకు లభించును. వెంటనే సంప్రదించండి.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 25






## పంచాయితీ ఎన్నికల ఫలితాలమీద ముఖ్యమంత్రి ధోరణి విచిత్రంగా ఉంది!

ఇది ఎన్నికల సంవత్సరంగా మారింది. ఈ సంవత్సరం చివరివరకూ ఏదో ఒక ఎన్నిక జరుగుతూనే వుంటుంది. అందులో

రాజధాని విలేఖరి

కొన్ని ప్రజలతో సంబంధంలేని గనుక వరవాలేదు.

ప్రస్తుతం ముగిసిన సమితి, పంచాయతీ ఎన్నికలవల్ల ఒకటి స్పష్టపడింది. పట్టి, కులం ఖాగావనిచేశాయి, మిగిలిన ఎన్ని నామమాత్రమని రుజువైంది. గెలిచినవారూ, ఓడినవారూ అత్యధికసంఖ్యలో కాంగ్రెస్ ఐ వారేగనుక గొడవలేదు. కాని ఏటొచ్చీ ముఖ్యమంత్రి. మంత్రుల ధోరణే అర్థంకావడంలేదు.

ఎన్నికలు పార్టీరహితంగా జరపా అన్నారు. బాగానేవున్నది. ఈ దేశ్యాగా కాంగ్రెస్ ఐ వారు బలాబలాలు తేల్చుకున్నారు. ఇందుకు అన్నిమార్గాలూ అనుసరించారు. సాక్షాత్తు మంత్రులే రంగంలోదిగి, వ్యవహారం నడిపించారు. కొందరికి, ఊహకా ఎక్కువమందికి శృంగభంగమైందికూడా. అలాగే కానన సభ్యులుకూడా పరువు నిలబెట్టుకోడానికి తిప్పలుపడ్డారు. తీరా ఎన్నిక అయిన తరువాత "మావాళ్ళే ఎక్కువమంది గెల్చార"ని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. నిజమే; అయితే ముఖ్యమంత్రి తర్కంప్రకారం గెలిచిన కాంగ్రెస్ (ఐ) సమితి ప్రెసిడెంట్లపై పోటీ పెట్టినవారిమీద చర్య తీసుకుంటారా? వారిని కాంగ్రెస్ (ఐ) నుంచి తొలగిస్తారా? గెలిచినవారంతా కాంగ్రెస్ ఐ

- మిగత 6 వ పేజీలో

## సిఫారసుల రంగంలో అంజయ్య కుమారుడు

కృతజ్ఞతాంజలి



వెంకటగిరి పంచాయితీ సమితి అధ్యక్షపదవికి ఎన్నికలలో నాకు విజయము చేకూర్చిన ఓటరు మహాశయులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, సాయమొసంగిన దాతలకు, నా హృదయపూర్వక కృతజ్ఞతలు. సమితి పురోభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేయగలననియు మరియు ఎల్లవేళల అందరి సేవ చేయగలనని మనవి చేయుచున్నాను.

మీ విశ్వాసపాత్రుడు,
ఓరేపల్లి వెంకటసుబ్బయ్య

NEW FROM BINNY'S

SCHOOLMATE

Polyester-blended casement uniform material

Generations have schooled in BINNY uniforms, but then, BINNY has come a long way

BINNY now introduces SCHOOLMATE uniform material. It's durable and uncrushable—with the exclusive BINNY feel and fall

Long-lasting uniforms that are economical and require less maintenance

Specially created for school children



BINNY

Children, look smart this year.

— Whole Sale Distributors —
MURALI TEXTILES – NELLORE-2

# శాసనసభా రాజకీయాలకు పంచాయితీ లేసోపానమా?

## చుండి జగన్నాథ్నం

ఇన్లాళ్ళంగానే పంచాగంగారు. పంచాయ తీల ఎన్నికలు ఈమాత్రం ప్రశాంతంగా, ఉత్సాహంతో కూడిన వాతావరణంలో జరగడం చూసి ఎంతో మనకందరికీ గర్వ కారణం. అక్కడక్కడా జరిగిన కొట్లా టలు, పికిరిమైన సంఘటనలు కూడా లేకుండా వుంటే ఇంకా బాగావుండేది. ముందు జాగ్రత్త తీసుకొని వుంటే, ఎన్నికలలో పడటి పార్టీల ఒప్పందాలు జరిగి అవన్నో స్ఫూర్తి, అనర్థాన్నవంగా పంచాయతీ ఎన్నికలు పూర్తి అయివుండేవి.

ఇకముందైనా, పంచాయతీ సమితుల విగ్రహ విషయంలో మనమందరం కలిసి మన పంచాయతీరాజ్యంలో చేయ వలసిన కార్యక్రమాలను ఉత్సాహంతో సాగించుకుంటే, రాష్ట్రం చాలాముందుకు పోతుంది. దేశానికి ఆదర్శమవుతుంది.

ఈ విజ్ఞప్తి చదివాక మర్మం ఒక చోటే వున్నది. శాసనసభలు, పార్లమెంటరీ (లోక్‌సభ) రాజకీయాలకు సోపానముగా పంచాయతీ సమితుల కార్యక్రమాలు వుండరాదు. ప్రజలు తమకు కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోడానికి ఏర్పడినది పంచాయతీరాజ్యం. నూటికి నూరు పాళ్ళు ప్రజాస్వామ్యంపరిపాలన పంచాయతీ రాజ్యం. ఇందులో సాయపడడం మనందరి కర్తవ్యం.

ఈ దిశలో ఒక అడుగు పడిందని మా విశ్వాసం. ఇంకా రెండడుగులు వేయవలసిందని అందరికీ మా విజ్ఞప్తి.

### పార్టీల మార్పిడే మన వేదాంతసారం!

రామాయంపేట వరదరద్దినది ప్రతిపక్షం సహకారం పరిష్కున్నంగా వుటూ వున్నది. అందువల్ల, ఇంకాం భద్రంగా కావలసినన్ని స్థానాలను గెల్చుకుంటుంది పార్టీల నాయకులు తమకిష్టంవచ్చిన పార్టీలో వుంటారు. ఇనుగుపడితే పార్టీ మార్చేస్తారు. మానవ వస్త్రాన్ని విడిచి కొత్త వస్త్రాన్ని ధరించినట్లుగానే మానవుడు (జీవులు) ఒక జన్మనువీడి మరొక జన్మను పొందుతారు గనక మృత్యు భయం వద్దని మన పెద్దలు ఘోషించారు. ఆ పరమరహస్యాన్ని గుర్తించిన మన పార్టీల నాయకులు ఇంకో జన్మ దాకా ఎందుకు-ఈ జన్మలోనే పార్టీ మార్పిడి ద్వారా పునర్జన్మలను అశేషగా పొందవచ్చునని తీర్మానించుకున్నారు. అక్షరాలా ఆ తీర్మానాలను అమల్లోకి తెస్తున్నారు. వారి మాటలకు చేతలకు తేడా వుందని ఆరోపించేవారు మహాపాపాత్ములు!

### తస్మాత్ జాగ్రత్త!

అరటా పోసింది. ప్రజలందర్నీ-ముఖ్యంగా పేదలను-వేధించే అధికధరల సమస్య సంగతి ఏమిటి? ఈ జాడ్యం ఆ జనతా ప్రభుత్వం మూలాన వచ్చింది. ఇంతలో పోతుందా-అని ఇంకాం వారు అంటారు. ధరలు సగానికి చేస్తామనీ, చక్కగా పనిచేసే ప్రభుత్వం తెస్తామనీ అంటేరే ఇంకాం వారు-ఏదీ కను చూపు

-కొరవ 8 వ పేజీలో

---

నాయుడుపేట గ్రామపంచాయితీ కార్యాలయము

## టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. 2 3/8-81 ది 16-6-81 ది

నెల్లూరు జిల్లా, నాయుడుపేట తాలూకా, నాయుడుపేట గ్రామపంచాయితీకి ఈ దిగువ తెలిపిన వస్తువుల సప్లయిచేయుట తే 27-6-81 ది శనివారం పగలు 11-00 గంటలవరకు సీల్డు టెండర్లు కోరడమైనది టెండర్లు దాఖలు చేయువారు నిర్ణీత ధరావత్తును రొఖ రూపమున చెల్లించవలెయును. టెండర్లు అదే దినము పగలు 11-30 గంటలకు టెండరదార్ల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

| వరుస నెంబరు | సప్లయి చేయవలసిన వస్తువుల | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|
| 1. | 1981-82 సంవత్సరమునకు వీధి లైట్లకు కావలసిన లైటింగు సామానులు సప్లయిచేయుట లైటింగు సామానుల తయారుచేయు కంపెనీల నుండి గాని లేదా అధికారము పొందిన డిస్ట్రిబ్యూటర్ల నుండి గాని టెండర్లు కోరడమైనది. సదరు లైటింగు సామానుల పేర్లు, లేక (ట్రేడ్ మార్క్) మైసూరు కంపెనీవారిగా వుండవలెను) | రూ. 75/- |
| 2 | 1981-82 సం॥మునకు మంచినీటి సరఫరాకు కావలసిన సామానులు సప్లయి చేయుట | 50/- |
| 3. | వీధి దీపములకు ట్యూబులైటు ఫిక్చర్లు సప్లయిచేయుట (వైరు, పైపు, క్లాంపులు మరి యితరములతో) | 100/- |
| 4. | 1981-82 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి కాకీ యూనిఫారములు సప్లయిచేయుట | 50/- |
| 5. | 1981-82 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి పాదరక్షలు సప్లయిచేయుట. | 20/- |
| 6 | 1981-82 సం॥మునకు కావలసిన ఎల్లో హెల్త్ సామానులు సప్లయిచేయుట. | 50/- |
| 7 | 1981-82 సం॥మునకు ఫినాయిలు, బ్లీచింగు పౌడరు సప్లయిచేయుట. | 25/- |
| 8 | 1981-82 సం॥మునకు పంచాయతీ ఎద్దులకు కావలసిన ఎండు గడ్డి, తవుడు మున్న సప్లయిచేయుట. | 25/- |
| 9. | 1981-82 సం॥మునకు కావలసిన స్టేషనరీ సామానులు సరఫరాచేయుట. | 50/- |
| 10. | 500-18 డబుల్ ట్యూబులు, టైర్లు సరఫరాచేయుట | 50/- |
| 11. | రోలింగు షట్టర్లు ఈ క్రింది డిజైనుల ప్రకారం సప్లయి చేయుట. 18 గేజి గలది, వెల్డింగు జాయింట్లు లేకుండా 3" రోలింగు సెక్షన్లు, ఒకదాని కొకటి లాకింగు సంబంధముతో హెవీడ్యూటీ ఎమ్. ఎస్. క్లిప్పులతో కొనలు లాక్ చేసినది. 12 మి. మి. మందము గల బ్రిడ్జి మొత్తము రీఇన్‌ఫోర్స్‌డ్ లాక్ సైజు. ప్రెస్సుచేసిన ఎమ్. ఎస్. గైడు ఛానల్సు మరియు బ్రాకెట్టుప్లేట్లు రోలరు షాఫ్టు హెవీ "సి" క్లాసు పైపు మరియు హై టెన్సైల్ వైర్ స్ప్రింగులతో బిగించియుండవలెను. క్లియర్ సైజు వెడల్పు 8'-0" × హైట్ 7'-0" ఓవరు ఆల్ సైజు 8'-6" × హైట్ 8'-6" ఏరియా 71.64 స్క్వేరు మీటర్లు | 1000/- |

టి. రమణయ్య,
కార్యనిర్వహణాధికారి.

---

# మాట కచేరి

'గోపి'

## సమితి రాజు
## వెడలె రవితేజములరయగ...

"సవితో గవితో నాకు తెలీదుగానీ లేక లేక వచ్చిన ఈ ఎలక్షన్లలో మీరు పిలవాల్సిందే, గెలవాల్సిందే" అని హూకుం జారీచేసి అలకపాన్పుచేరిన తన ప్రియ వేలు ప్రియురాల్ని ఎల్లా ప్రసన్నురాల్ని చేసుకోవాలో తెలియక తికమక పడ్డాడు సారాయి కాంట్రాక్టరు. ముందుపోతే నుయ్యి వెనక్కిపోతేగొయ్యి. నిలబడితే మరొకటి రెండు ఆశలు; నిలబడక పోతే ఇక గోషడీవరకు పైగా పంచాయతీ ఎన్నికల తర్వాత సా. కాం. కు మరొక అనుమానంకూడా పెనభూతమై పీకలమీద కూచుంది. ఈ ఎలక్షన్లలో తానేగనక నిలిచి గెలవలేకపోతే, నిలిచి గెలిచిన వీరుణ్ణి తన ప్రియవేలు ప్రియురాలు అర్జెంట్‌గా వరించింది. వాడికే తక్షణమే ట్రాన్స్‌ఫరై పోగలదని వాతావరణ పరిశీలకుల రాతావర్తమానం. ఆరొకటి; ప్రియవేలు జీవితంలో మాదిర్నే రాజకీయ జీవితంలో కూడా 'సమితి' అన్నదొకటుంటేనే రంజాయింపు హోదా హుందా అని ఇటీవలనే కల్గిన జ్ఞానోదయం ఒకటి.

అంతే, మన్నాడు కోడికూసే వేళకు నిద్రలేచి (సా. కాం. దివాణంలో కోళ్ళు దిక్కుల్లా వేళకు "వచ్చానులో" అని రావు లేక వెళ్ళుడు అని విని సా. కాం. ఒళ్ళు విరుచుకొని కళ్ళు తెరుచుకోవడం

- కొరవ 8 వ పేజీలో

---


## అభినందనలు



మా
సామంతు సుబ్బారెడ్డిగారు
బుచ్చి సమితి అధ్యక్షుడుగా
ఎన్నికైనందుకు మా హృదయపూర్వక
శుభాభినందనలు.

-ఇప్పగుంట విజయభాస్కర రెడ్డి,
బుచ్చిరెడ్డిపాళెం.


---


J.C

అన్ని స్కూళ్ళ యూనిఫారంలు

బిన్నీ మఫత్‌లాల్ S. Kumars

10% కాటన్ మరియు టెరికాటన్ డిస్కౌంటు ఇస్తున్నాము

N.B: యూనిఫారంలు కొన్నవార్కి నేమ్‌స్టిక్కర్లు FREE

రాయవరపు శంకరయ్య & సన్స్

ట్రంకురోడ్డు, — ఫోన్: 133 — నెల్లూరు.

# పంచాయితీ పాలకులుగా ఎన్నికైన కొత్త సర్పంచ్‌లు

రాపూరు

అనంతమడుగు- బండేపల్లి సుబ్బ స్వామి, ఆదూరుపల్లి- కొమ్మి వెంకట రామయ్య, ఆకిలవలస- కొండ్లపూడి దశ రథరామిరెడ్డి, బిరదవోలు- రాపూరు అంకయ్య, బొజ్జనపల్లి- తాటిబోయిన వెంకటసుబ్బయ్య, దాగిలం (హ)- ఒత్తు వెంకట సుబ్బయ్య, చీకవోలు (హ)- కనుపూరు వెంకటయ్య, చిలకల- బొలినేని ఆంజనేయులు, చింతలత్మకూరు- ఏలూరు వెంకటయ్య, చింతలపాళెం- నాగినేని వెంకటరమణయ్య, చెర్లోపల్లి- బద్దెవోలు వెంకటరెడ్డి, దాదూరు- ఉండేల చంద్రశేఖర రెడ్డి, జోగపూడి- పుచ్చలపల్లి సుబ్బ రమయ్య, దేవరవేమూరు- పొన్నపూరం రామయ్య, దగ్గంట- ఆద్దూరు రమణ రాజు.

ఎర్రవరపు- వరద బండి వెంకటరామిరెడ్డి, గిలకపాడు- కేతు లక్ష్మీనరసారెడ్డి, గోకులబృందావనం- అప్పు రమణయ్య, గోనుపల్లి- మాతంపాటి గోపాలనాయుడు, గ్రిద్దలూరు- నల్లూరు శేషారెడ్డి, గలింకెట్ల (హ)- కుందాల రమణయ్య, గుండవోలు- పెనగాని లక్ష్మీనరసారెడ్డి, ఇసుకపల్లి- వెరమల్ల రమణారెడ్డి, జోగిపల్లి (గి, దాలంరత్ల) చినకోటయ్య, జోరేపల్లి (హ)- ఎల్. వరసయ్య, కుమ్మరగుంట- దాగెం రమణారెడ్డి, కదంపల్లి- నువ్వుల పాపానాయుడు, కోమటిగుంట రాజా

### రాపూరు
### వింజమూరు
### సమితులు

పాళెం- అద్దేపల్లి వెంకటసుబ్బరాజా, కొమ్మిపాడు (గి)- మద్రివల్లె పెద్దయ్య, కలిచేడు- షేక్ అబ్దుల్ రవూఫ్, కేసమనేపల్లి- పుప్పూరి చలమానాయుడు

లింగవపాళెం- మద్దులూరు చినసుబ్బరాజా, లింగసముద్రం (గి)- తిరుమలచెట్టి మస్తానయ్య, మద్రిపల్లి- వెంపులూరు పుల్లయ్య, ముంగల వెంకటాపురం- ముంగల నరసప్పనాయుడు, నెల్లేపల్లె- అంజెన శంకరరెడ్డి, పాలూరు- కీర్తిపాటి శంకరరాజా, పల్లికొండ- కొల్లవనేని పంజీవయ్య, వంగిలి- వంగాటి ఎల్లయ్య, పెనుబర్తి- కొల్లా పాండురంగయ్య, పొక్కందల (హ)- పసల వెంకట స్వామి, పోలేగుంట (హ)- కుమ్మర గుంట కృష్ణయ్య, పొక్కపల్లి- గూడూరు సీతారామరాజా, పెరుమకొండ- పెరుమకొండ రమణయ్యనాయుడు, రామసాగరం- అంజాటి రంగయ్య, రంగవరామపురం- అవుల రామయ్య.

రాజుపాళెం (దాగిలం) (గి) దొంతు వాతుల పోలయ్య, రాజోలు ఎర్రగుంట పాళెం- ముప్పాళ్ల వెంకటసుబ్బరాజా, రాపూరు- బత్తిన పట్టాభిరామరెడ్డి, రావాయ పాళెం- కమ్మ కృష్ణయ్య, సంక్రాంతి పల్లి (గి)- ఇండ్ల రమణయ్య, సిద్దవరం- కలపాటి రామచంద్రారెడ్డి, సైదాపురం- మన్నూరు సిద్దయ్య, తెగచర్ల- బొద్దు రమణారెడ్డి, తూమాయి (హ)- రేపూరు అంకయ్య, తుమ్మలతలపూరు- సాయిప

—కొరవ 11 వ పేజీలో

# పెండ్లిండ్లు

శర

★ వరుడు- నెల్లూరు వార్తా ఇజగా పనిచేసి, ప్రస్తుతం తమ్మిలేరు రిజర్వాయరు డివిజన్‌లో వున్న శ్రీ ఎన్ కొండలరావు కుమారుడు సాయిప్రసాద్ బి.ఎస్.సి. వధువు- కొత్తపాళెం, శ్రీ సహెచ్ పి.స్వామి కుమార్తె వరమేశ్వరి. వివాహం జూన్ 13, నెల్లూరులో.

★ గడ్డలోవ సర్పంచ్ శ్రీ అమిలిశెట్టి వెంకటసుబ్బయ్య దౌహిత్రుడు, శ్రీ తిరుమలశెట్టి లక్ష్మీనారాయణ కుమారుడు అరిజాలు వరుడు; తెనాలి తాలూకా చిలమూరు వాసి, స్వర్గీయ సాగిరి వెంకట స్వామి కుమార్తె కృష్ణకుమారి వధువు. జూన్ 11 తేది తిరుపతికొండమీద పెండ్లి జరిగింది.

★ కావలి స్వస్థానీయుడు, ఒంగోలు అడ్వొకేటు శ్రీ ఎం. బాలసుబ్రహ్మణ్యం కుమార్తె; ఆంటే నెల్లూరు డాక్టరు కొండూరు రామకృష్ణమూర్తిగారి దౌహిత్రి వెంకటలక్ష్మి బి.ఎ., తిరుపతి వెటరినరి కాలేజి అసోసియేట్ ప్రొఫెసరు శ్రీ సి సహస్రనామము పుత్రుడు; బెంగుళూరు 'బెల్' ఇంజనీరు నాగసుందరరావు బి.ఇ. (ఎలక్ట్రానిక్స్). వీరి పరిణయం 11 తేది ఒంగోలులో సదువృస్యహం.

★ కమ్మపాళెం వాసి; హార్టికల్చర్స్ అండ్ రెక్స్‌టైల్స్ అడిషనల్ డైరెక్టరు, రిహాబిలిటేషన్ స్పెషల్ ఆఫీసరు శ్రీ బి యానాదయ్య కుమార్తె శైలజ; దుండిగం శ్రీ కాంద్ర కోటేశ్వరరావు కుమారుడు డాక్టర్ సుబ్బానాయుడు ఎం.బి.బి.ఎస్. వివాహం 11 తేది నెల్లూరు శ్రీనివాస మహల్.

★ నెల్లూరు కలెక్టరు ఆఫీసు యు.డి. సి. శ్రీ వల్లూరు నాగభూషణం కుమార్తె శశికళ; అతని మేనల్లుడు, కవర్ట్ జుట్టాకుప్ప కార్యోద్యోగి గోవర్ధనరావు ఎం.ఎ. వివాహం 11 తేది నెల్లూరులో.

★ విడూరు- మన్నెమాల సుందర రామరెడ్డికుమారుడు శేషాద్రిరెడ్డి; మెట్టు- శ్రీ కావం దశరథరామరెడ్డి కుమార్తె సుప్రజ వివాహం మే 9, గూడూరు శ్రీరామటాకీస్.

★ గూడూరు- శ్రీ తూపిలి దశరథ రామయ్య కుమారుడు సురేంద్ర ఎం.ఎ., బి.ఎల్., ఎస్ బి; వేగూరు కరణం శ్రీ భుజగేంద్రరావు కుమార్తె సురేఖ. వివాహం గత 7 తేది నెల్లూరు టౌనుహాల్.

★ కావలి- శ్రీ పూమారు కోటారెడ్డి పుత్రుడు శంకరరెడ్డి; రాపూరు తాలూకా, తెగచర్ల, శ్రీ బొర్దు రమణారెడ్డి పుత్రిక పీకజ కళ్యాణం గత 13 తేది కావలి శ్రీరాం.

★ వింజమూరు స్కూల్స్ డెప్యూటి ఇన్‌స్పెక్టరు శ్రీ గ్రిద్దలూరు శివశంకరరావు కుమార్తె విజయలక్ష్మి (బి.ఎ.); కార్వేటినగరం శ్రీ కదిరిమంగళం వరదరాజ పిళ్ళె కుమారుడు వరసింహులు బి.కాం. (బి.ఇడి.). పెండ్లి నెల్లూరు శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం.

★ గూడూరు- శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి మనుమడు, చెంగారెడ్డి కుమారుడు ప్రద్యుమ్న; మోపూరు శ్రీ రెడ్డెం రామచంద్రారెడ్డికుమార్తె ప్రశాంతి పెండ్లి గత 10 తేది నెల్లూరు శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం.

★ గూడూరు తాలూకా కొత్తపాడు శ్రీ నేదురుమల్లి స్వామిరెడ్డి పుత్రిక జ్యోతి; మెట్టు- శ్రీ కావం సుబ్బరామరెడ్డి పుత్రుడు రాజారామరెడ్డి ఎం.ఇ. గత 14 తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం.

★ శ్రీ వానిరెడ్డి మల్లారెడ్డి కుమార్తె విజయశ్రీ బి.ఎ., వింజమూరు తాలూకా రాజుపాళెం వాసి శ్రీ డి. వెంకటసుబ్బారెడ్డి కుమారుడు హైదరాబాదు ఫిషరీస్ ఇన్‌స్పెక్టరు కృష్ణారెడ్డి ఎం.ఎస్‌సి. పెండ్లి గత 20 తేది నెల్లూరులో టి.వి. ఎస్. కళ్యాణ సదనం.

★ రిటైర్డ్ కస్టమ్స్ ఎక్సైజ్ సూపరింటెండెంటు శ్రీ ఎ. కమల్‌సింగు కుమారుడు సాయిరాం సింగ్; శ్రీ ఎస్. శంకర సింగ్ కుమార్తె విమల. వివాహం మే 17 తేది నెల్లూరు వెంకటేశ్వర కళ్యాణ మండపం.

★ నెల్లూరు జేమ్స్‌గార్డెన్ వాసి మన్నెపల్లి రాఘవయ్యకుమారుడు మణిప్రసాద్

—కొరవ 11 పేజీలో


# ప్రతిష్టమైన జాతీయ సమైక్యత రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ పవిత్ర దేవాలయాలకు, మసీదులకు, గురుద్వార్‌లకు, చర్చిలకు నిలయం.
- ఆంధ్రప్రదేశ్ ప్రజలందరు మత పరమైన పండుగలను కలిసికట్టుగా జరుపుకుంటారు.
- కుల, మత విచక్షణ లేకుండా ఇక్కడి ప్రజలందరూ జాతర్లలోనూ, మేళాలలోనూ, ఉర్సు ఉత్సవాల్లోనూ పాల్గొంటారు.
- సంఘీభావంతో కృషిచేసి పనిచేయడం ద్వారా పరిశ్రమలు, వ్యవసాయం, విద్య మొదలగు వివిధ రంగాల్లో మనం ప్రశంసనీయమైన ప్రగతిని సాధించాం. ఈ సంఘీభావాన్ని యిదేవిధంగా కొనసాగిద్దాం.
- సంఘ వ్యతిరేకశక్తుల కార్యకలాపాలను అరికడదాం.
- సాంఘిక దురాచారాలను నిర్మూలించడంలో ప్రభుత్వంతో సహకరిద్దాం.
- వదంతులను నమ్మవద్దు.
- శాంతిభద్రతలను నెలకొల్పడంలో ప్రభుత్వంతో సహకరించడం ప్రతి పౌరుని కర్తవ్యం.
- ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య చైతన్యవంతమైన నాయకత్వంలో మన రాష్ట్రం పేరు ప్రతిష్టలను యినుమడింపచేద్దాం.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్.

No : 25.

# జిల్లావార్తలు * * జిల్లావార్తలు

పోలీసుకే రక్షణలేదు!

## బిట్రగుంట రైల్వేస్టేషన్లో దొంగతనాలు

బిట్రగుంట రైల్వేస్టేషన్లో దొంగతనాలు విపరీతమై పోతున్నాయి; ప్రయాణికులు తీవ్రంగా నష్టపోతూండటంతో ఒక రైల్వే మిత్రుడు రాస్తున్నారు. ప్రయాణికులకే ఏమిటి? అసలు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సుకే ప్రొటెక్షన్ లేక పోతూంది. మొన్న 8 తేది రాత్రి రైల్వే పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టరు బంధువొకామె తిరుమల ఎక్స్‌ప్రెస్ కోసం పోతుంటే, ఓవర్ బ్రిడ్జిమీద ఎవరో అమాంతం ఆమె మెడలోని అరకాసువర్ల బంగారు సరుడు లాక్కొని ఉడాయించేశారట. పోలీసు పోస్టు కానిస్టేబుల్ కానీ స్టేషన్లో పహరా పురిగా వెతికారట గానీ, వాడింకా స్టేషన్ లోనే కాచుకొని వుంటాడా. పోలీసులు రాకపోతారా, తనను పట్టుకోకపోతారాఅని ఎదురుచూస్తూ?

రైల్వేస్టేషన్లోనేగాదు, తమ క్వార్టర్సులో కూడా ఈ దొంగతనాలు జాస్తి అయిపోయాయని రైల్వే ఉద్యోగులంటున్నారు. రైల్వే పోలీసు నామకార్థమే!

అసలు తిరుమల ఎక్స్‌ప్రెస్, బొకారో ఎక్స్‌ప్రెస్, జమ్మూతావి వంటి రైళ్ళను బిట్రగుంటలో ఆపడమే దండగ. ఎక్కడ ఎక్కేవారూ వుండరు; దిగేవారూ వుండరు. దొంగలకోసం ఆగాల్సిందేనేమో, ప్రయాణికులకు మాత్రం ఏమీ సౌకర్యంకాదు.

బిట్రగుంట స్టేషన్లోనేగాదు, నెల్లూరు స్టేషన్లో కూడా రోజూ దొంగతనాలే. మరీ హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ వచ్చినప్పుడైతే, రోజూ జేబుదొంగతనాలే. ఎక్కే దిగే రద్దీ రిజర్వేషన్లకోసం అదుర్దాగా పరుగులెత్తడం. ఈ హడావుడిలో జేబుల కత్తిరించడం జోరుగా జరుగుతూంది. ఒక ముఠా యిదేపనిగా వున్నట్లుంది. రైల్వే పోలీసు ఏమీ చెయ్యలేకుండానో, లేక చెయ్యకుండానో వుంది.

ఘోరం! ఘోరం!

## ఈదులవారిపాళెం అగ్నిప్రమాదం-బాలిక మరణం

నెల్లూరు తాలూకా ఈదులవారిపాళెంలో 16 తేదీ ఉదయం జరిగిన అగ్నిప్రమాదంలో అన్నం హనుమాయమ్మ అనే పదేళ్ళ బాలిక సజీవదహనమైపోయింది. చిన్న పూరిల్లట; అంటుకున్నదట. పాపం, ఆ బిడ్డ ఒక్కతే వున్నదట యింట్లో. మంటలు వ్యాపించేసరికి దిక్కుతోచక, బయటికి రావాలసిందిపోయి, లోపలికి పరుగెత్తిందట. అంతే; ఆ మంటల్లో చిక్కుకొని మాడి మసిబొగ్గయిపోయింది.

ఈ ప్రమాదంలో రెండు యిళ్లు, ఒక పశువుల కొట్టాం, మూడువేల రూపాయల కరెన్సీ కాలిపోయాయట.

13 తేది రంగాచార్యుల కండ్రికలో -ఇదీ బ్రహ్మదేవం సమీపగ్రామమే. మరొక అగ్నిప్రమాదం 21 పూరిళ్లు, ఏడు పశువుల కొట్టములు, 14 వేల రూపాయల కరెన్సీ 5 పుట్ల ధాన్యం, 12 సవర్ల బంగారునగలు, పదిగడ్డివాములు వరకు రామబ్రహ్మయ్యాయట. నష్టం 85 వేలంటున్నారు.

ఈ రెండు ప్రమాదాలకు కారణం అంతుబట్టలేదు. ఇల్లాలి అశ్రద్ధ అయివుంటుందని అంటున్నారు.

ఎండాకాలం పొయ్యి, దీపం, అగ్గిపుల్ల, బీడిముక్క-ఇవే పెద్ద ప్రమాదాలకు దారితీసేది. పల్లెటూళ్ళలో పూరిళ్లు ఎక్కువ. ముఖ్యంగా పల్లెల్లో జాగ్రత్తగా వుండవలసిన సమయం ఇది.

అయ్యవారప్పకండ్రిగ ప్రశ్న

## 'రోడ్డంటే ఏంది తాతా?'

-అని అడుగుతున్నారట అయ్యవారప్ప కండ్రిగలో పిల్లకాయలు.

అయ్యవారప్పకండ్రిగ కృష్ణాపట్నానికి రెండు మైళ్ళలోవుంది. కృష్ణాపట్నం నుంచి తంభునితోపుదాకా కంకరరోడ్డు వేశారట. ఇక అక్కడినుంచి ఒక్క మైలుంటుంది అయ్యవారప్ప కండ్రిగ దానికి దారిలేదు రోడ్డులేదు.

దమ్మాయిపాళెం రైతు శ్రీ ఎల్. నారాయణరెడ్డి అయ్యవారప్ప కండ్రిగ దుస్థితిని గూర్చి స్వయంగావచ్చి చెప్పి "ఏట్లాగయినా రోడ్డు వెయ్యించేటట్లు చూడండయ్యా" అని మమ్మల్ని ప్రాధేయపడిపోయాడు. అతను అయ్యవారప్ప కండ్రిగకు వెళ్ళి, మీ వూరికి రోడ్డు వేయించుకోండని ఊళ్లో వాళ్ళకు చెప్తే, పిల్లకాయలు 'రోడ్డంటే యేంది తాతా!' అని అడిగారట.

ఎన్నాళ్లకీయ తగలేస్తున్నారో; ఒక మైలు రోడ్డు వేయించేందుకు వెంకటాచలం సమితికి ఏం చేతకాక పోయిందా? కొత్త సమితి అధ్యక్షులు వచ్చారు గనుక, ఇకనైనా ఇట్లాంటి గ్రామాలకు దారిదొంకలు ఏర్పరుస్తారని ఆశిద్దాము.

మునునూరువారిపాళెం సమస్య

## దురాక్రమణ తొలగించకుంటే నిరాహారదీక్ష!

నెల్లూరు తాలూకా, మునునూరువారిపాళెంకి చెందిన స్వాతంత్ర్యయోధుడు శ్రీ ఎం. సుందరరామరెడ్డి నిరాహారదీక్ష బూనుతానని కలెక్టరుకు హెచ్చరిక పంపాడు. మునునూరివారిపాళెం రోడ్లో గ్రామ రైతుల దురాక్రమణలు తొలగించాలన్నది ఆయనకోర్కె. దీనికోసం ఆయన రెండేళ్ళక్రితం ఒకసారి నిరాహారదీక్ష చేశాడు. అయితే అప్పటి అధికార్లు ఆక్రమణలు తొలగిస్తామని హామీయిచ్చి దీక్ష విరమింపజేశారు. రెండేళ్ళు గడచినా అవనిలో పురోగతిలేనందువల్ల, ఇప్పుడు కొత్తగా మళ్ళీ దీక్షకు దిగబోతున్నారు, సుందరరామరెడ్డిగారు.

—కొరవ 10వ పేజీలో

ప్రజల మనిషి.
ప్రజా సేవాభిలాషి.



శ్రీ ఆనం భక్తవత్సలురెడ్డిగారు
ఇందుకూరుపేట సమితి అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంలో
వారికి మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
భక్తవత్సలురెడ్డిగారి విజయానికి కృషిచేసిన శాసన సభ్యులు
శ్రీ కె. వి. సుబ్బారెడ్డి,
శాసనమండలి సభ్యులు
శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారికి
అసంఖ్యాక ఓటరు మహాశయులకు మా ధన్యవాదములు
—సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి,
కోవూరు
కుమారులు.

రైతు కూలీసంఘ రాష్ట్ర మహాసభలు

# అనాదిగా దోపిడికిగురౌతున్నది రైతాంగమే!

రైతు సభలు పెట్టడం ఈ మధ్యకాలన్న రాజకీయ పార్టీలకు హాబీ అయిపోయింది. తమ్మయ్యనిన్నల దగ్గరనుంచి కాంగ్రెసీయులదాకా రైతుసభ పెట్టని రాజకీయ పార్టీలేదు; రైతు సమస్యలు పరిష్కరించని రైతు బాంధవులూలేరు. ఇన్ని సభలు పెట్టినా రైతు స్థితిగతులలో మార్పేమీ లేదంటారా- అది రైతు తలరాత. సభలు, సమావేశాలు, ఉపన్యాసాలు, తీర్మానాలు... ఇవేవీ రైతు తలరాత మార్చలేవు.

మొన్న 14, 16 తేదులలో ఆంధ్ర రాష్ట్ర రైతు కూలీ సంఘం నెల్లూరులో రాష్ట్ర మహాసభలు జరిపింది. సి.పి.ఐ (ఎం. ఎల్) కి చెందిన సంఘమిది. సభల ఏర్పాటు, నిర్వహణలో క్రమశిక్షణలో, వాళ్ళనుంచి నేర్చుకోవలసింది చాలా వున్నదన్నంత పకడ్బందీగా ఏర్పాటుచేశారు.


సభలు టర్ఫ్‌గ్రౌండులో జరిగాయి. ఇంద్రవెల్లి గోండుల స్మృతి చిహ్నంగా సభా ప్రాంగణానికి ఇంద్రవెల్లినగర్ అని పేరు పెట్టారు.

సభలు-సమావేశాలు

14 తేది ఉదయం ప్రతినిధుల సభ. రాష్ట్ర నలుమూలలనుంచే కాక, అస్సాం, మణిపూర్ వంటి దూర రాష్ట్రాలనుంచి కూడా ప్రతినిధులు వచ్చారు. ఎర్ర జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన సభను శ్రీ కె. వి. రమణారెడ్డి అధ్యక్షించారు. విప్లవ రైతాంగ పోరాటకాలంలో రైతు కూలీలు-ఉరుముల మెరుపులవంటి వారని ఆయన అభివర్ణించారు.

—కొరవ 10 వ పేజీలో

- కృతజ్ఞత -
అన్నారెడ్డిపాళెం సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు
ఓటరు మహాశయులకు, ఇతర పెద్దలకు నా హృదయపూర్వక
కృతజ్ఞతాంజలి.
-పులగం చినవెంకురెడ్డి.



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డువారిచే ఆమోదింపబడినది.

# సినిమా కార్మిక సంఘంమీద నిర్మాతల తిరుగుబాటు!

నిర్మాతలు దర్శకులు తిరగబడ్డారు ఫిలిం ఎంప్లాయీస్ ఫెడరేషన్ పోటీరియాకు అనుబంధంగావున్న కొన్ని యూనియన్లమీద తిరుగుబాటు చేశారు. గ్లామర్ కీ చూడా పేరొందిన సినిమా పరిశ్రమలో తిరుగుబాటు రేపడం ఆశ్చర్యపడవలసిన విషయమే అయినా, అది క్రిందివర్గాలనుంచి కాకుండా పెట్టుబడి వర్గాలనుంచి రావడం యింకా ఆశ్చర్యపడదగిన విషయం. ఫిలిం ఫెడరేషన్‌వాళ్ళు నిర్మాతలను, దర్శకులను ఇబ్బంది పెడుతున్నారట. నిర్మాతకు తన ఇష్టానుసారం ఎవరికి ఉద్యోగం ఇచ్చుకునే స్వాతంత్ర్యం కూడా లేకపోయింది; తమకు కావలసిన వారిని యిందులో పాటిమున్ని కూడా యూనియన్ల ఇష్ట ప్రకారమే నియమించుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. లక్షలకు లక్షలు పెట్టుబడి వ్యాపారంచేసే మాకు కనీసం జూనియర్ ఆర్టిస్టులను ఎంపిక చేసుకునే హక్కుకూడా లేకుండా చేస్తున్నారని వారి ఆందోళన. ఒకవేళ యూనియన్ల అనుమతి లేకుండా ఏదైనా నియామకం జరిగితే, వెంటనే యూనియన్ల వారందరూ: దాని షూటింగ్‌కు అంతరాయం కల్గిస్తున్నారని నిర్మాతల ఆరోపణ.

ఈ నిర్మాతలు, దర్శకులు వగైరాలు వరుస్ అమల్గమేటెడ్ ఫిలిం ఎంప్లాయీస్ యూనియన్ అనే కొత్తసంస్థను స్థాపించుకొని, మొన్న 6 తేదీన మద్రాసు ఫిలిం

**సినిమా**

ఛేంబర్ ఆఫ్ కామర్స్‌లో పత్రికావిలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తాము ఈ నిర్ణయం తీసుకోవలసిన పరిస్థితులను విశదీకరించారు. ఫిలిం ఎంప్లాయీస్ ఫెడరేషన్ వారి 'దౌర్జన్యం' 'అరాచకం' యిట్లాగే మరికొంతకాలం సాగితే పరిశ్రమలో సంక్షోభం ఏర్పడి, స్టూడియోలు, రికార్డింగ్, రీరికార్డింగ్ వగైరాలన్నీ మూతపడే ప్రమాదం వుంటుందని విజయా నాగిరెడ్డి గారన్నారు.

దర్శకులకు జరుగుతున్న అవమానలను కె. బాలచందర్, భరణి సత్యం, దాసరి తదితరులు వివరించారు. షూటింగ్ జరుగుతున్నప్పుడు తమకు యిష్టం వచ్చినట్లు చెప్పినా తెప్పించుకోవడానికి యూనియన్ కార్డు లేదని గొడవచేశారని జరిమానాలు వేస్తున్నారు. ఈ అవమానాలను యింకా ఎంతకాలం దిగమింగుకున్నామని; ఆ కారణంగానే పరిస్థితి చావడంతో వేరుపడి కొత్త యూనియన్ స్థాపించుకున్నామని వారన్నారు. ఈ కొత్త యూనియన్‌లో రెండువందలమంది దర్శకులున్నారట. సినిమా పరిశ్రమలో పేరొందిన దర్శకులందరూ యిందులో వున్నారు.

అయితే ఇదంతా ఒక వైపు నుంచి వినవస్తున్న వాదనమాత్రమే. దీనికి సమాధానం ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నుండి రావాలి. అది రానిదే యథార్థ పరిస్థితులు తెలియవు. యూనియన్లవాళ్ళు దౌర్జన్యాలకు దిగడం దర్శకులను అవమానించడం ఎవరూ సమర్థించరు. కానీ యూనియన్ కార్డు లేనివారికి ఉద్యోగావకాశాలివ్వడం యూనియన్లను దెబ్బతీయడమే. పెట్టుబడిపెట్టేవాళ్ళం మేము, సినిమాలు

—కొరవ 11వ పేజీలో



నెల్లూరులో "నవ్య కళాంతి" స్థాపించి, దాదాపు ఇరవయ్యేళ్ళుగా కార్యదర్శిగా నాటకకళకు సేవచేస్తున్న ఎం. రాజారాంను 30 తేదీన టౌనుహాల్లో సన్మానించారు.

# హరిశ్చంద్రుడు

## అవార్డుయివ్వదగినచిత్రమా?

**చిత్రసమీక్ష**

ఫ్యూనరల్ స్పెషలిస్టు విశ్వేశ్వరరావు తీసిన నాలుగో అవార్డుచిత్రం యిది. ఇది కేవలం ఒక కాటికాపరి ప్రైవేట్, పబ్లిక్ జీవితాన్ని విప్పిచెప్పినచిత్రం.

కాటిసీనులేని హరిశ్చంద్రుడు సినిమా వుండదుకదా! మామూలుగా కాటి సీనుతో ప్రారంభమై శవాలను కరెంటుతో కాల్చే బీభత్స దృశ్యంతో ముగుస్తుంది. ఫ్లాష్ బ్యాక్‌లో కథచూపిస్తారు.

చిత్రనాయకుడు పరమేశం నిర్మించిన కరెంటు శ్మశానాన్ని అతని ...

—కొరవ 11వ పేజీలో

## జిల్లా గ్రంథాలయ సంస్థ

## టెండరు నోటీసు

| నెం | వస్తువు పేరు | సుమారువిలువ | | టెండరు డిపాజిట్టు |
|---|---|---|---|---|
| 1 | స్టేషనరీ | రు 6,000/- | | రు 250.00 |
| 2 | టెక్నికల్ స్టేషనరీ | 6,000.00 | | 250.00 |
| 3 | ముద్రణ మరియు బైండింగ్ | 8 000.00 | 200.00<br>200.00 | 400.00 |
| 4 | ఫర్నిచరు | 25,000.00 | | 1250.00 |
| 5 | కటింగు మిషన్ | 10,000.00 | | 500.00 |

టెండరు ఫారములు మరియు షరతులతోసహా పైవివరింపబడిన వస్తువులకు ఒకొక్కదానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో రు. 5/- చెల్లించి పొందవలయును. ఈ కార్యాలయమునుండి టెండరు ఫారములు తెప్పించుకొనినవారియొక్క టెండర్లు అంగీకరించబడవు.

సదరు టెండర్లు ఈ క్రింది సంతకందారునికి 15-7-81 సాయంత్రం 4.30 గంటలలోగా చేరునట్లు పంపవలయును. అదేరోజు సాయంత్రం 5-00 గంటలకు హాజరైనవారి సమక్షములో టెండర్లు తెరువబడును.

ఎస్. వి. రామిరెడ్డి

కార్యదర్శి జిల్లా గ్రంథాలయ సంస్థ, నెల్లూరు


**బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!**

**స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి**

**లోధ్ర**

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో

- ఉచిత వైద్య సలహాకు
- క్రింద పేర్కొనబడిన సలానముకు
- కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి

పేరు ______

విలాసము ______

______ PIN ______




**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** —రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజెన్సీస్ విజయవాడ —సికింద్రాబాద్



# ఆ చిరునవ్వు వెనక రహస్యం?

మంచి అలవాట్లు మరి! మహికో పరిశోధనలో పెంపొందించబడిన సంకర విత్తనాలే కావాలని కోరుకోవడంలాంటి అలవాట్లు, మహికో సంకర విత్తనాలతో పొలంనిండా పంటలు, జేబునిండా లాభాలు—నోటినిండా చిరునవ్వులు. మంచిలో మంచివి కొనండి—మహికో విత్తనాలు కొనండి.

ఉత్తమ విత్తనములు **mahyco**® విత్తనములు



తొందరగా పంటకు వచ్చే, ఎక్కువ పంటనిచ్చే, బూజు పట్టడం ఎదుర్కొనే **mahyco**® **ఎమ్ బి ఎచ్-110** సంకర సజ్జలు

విప్లవాత్మకమైన ప్రత్తి పంటకోసం **mahyco**® **ఎమ్ సి ఎచ్-1** **ఎమ్ సి ఎచ్-11** సంకర ప్రత్తి

కేవలం 110 రోజుల్లో వచ్చే మంచి మొక్కజొన్న పంటకోసం **mahyco**® **ఎమ్ ఎమ్ ఎచ్-1** సంకర మొక్కజొన్నలు

బ్రహ్మాండమైన జొన్న పంటకోసం **mahyco**® **ఎమ్ ఎస్ ఎచ్-33** **ఎమ్ ఎస్ ఎచ్-37** సంకర జొన్నలు.



మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కం. లిమిటెడ్

పోస్టు బాక్సు నం. 27, సర్దార్ పటేల్ మార్గ్, జాలనా-431 203

స్థాపితం : 1981 ఫోన్ : 939

# సింహపురి పబ్లిక్ స్కూల్

( రాజా ఎడ్యుకేషనల్ సొసైటీవారి సంస్థ )

( రిజిస్ట్రేషన్ 106/1980 )

దేవిరెడ్డి కోదండరామనగర్-నెల్లూరు 4 (ఆం. ప్ర.)

- మన నెల్లూరులో పిల్లలకు 'పబ్లిక్ స్కూల్' (పూర్తిగా రెసిడెన్షియల్) లేదనే కొరత తీరింది.
- నెల్లూరు పొదలకూరు రోడ్డులో 10వ కిలో మీటరు వద్ద అధునాతన స్కూల్ బిల్డింగ్లు, వసతి గృహము (హాస్టలు), అనుబంధముతో 60 ఎకరముల స్థలములో రూపొందింపబడినది మా 'సింహపురి పబ్లిక్ స్కూలు' పిల్లలకు ఈత, గుర్రపు స్వారీ నేర్చుకొనుటకు వసతి కలిగించాము.
- అనివార్య కారణములచే భవన నిర్మాణము పూర్తికానందున ఈ సంవత్సరం నెల్లూరు జర్నలిస్టు కాలనీ లోని అధునాతన గృహములో మా స్కూలును ప్రారంభించినాము.
- 1, 2, 3, 4 5, 6 తరగతులకు విద్యార్థులను చేర్చుకొనెదము మేనేజరు, సింహపురి పబ్లిక్ స్కూల్, నెం. 8 MIGH, జర్నలిస్టు కాలనీ, నెల్లూరు వారివద్ద రూ. 10/-లు జమచేసి అప్లికేషన్ ఫారం, ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

| | |
|---|---|
| భర్తీచేసిన దరఖాస్తు ఫారం చేర్చవలసిన ఆఖరు రోజు | 7-7-81 |
| ప్రవేశ పరీక్ష | 9-7-81 |
| ఇంటర్వ్యూలు-ప్రవేశపు ధృవీకరణ | 10-7-81 |
| క్లాసులు మొదలు | 15-7-81 |

**ఎం. ఎస్. రాజు,** ఎం.ఎ. బి.ఎస్‌సి.
ఎక్సిక్యూటివ్ సెక్రెటరి మరియు కరెస్పాండెంట్,
రాజా ఎడ్యుకేషనల్ సొసైటీ-నెల్లూరు.



ESTD : 1970 PHONE : 1843

# S. S. C.
&
# vii class

★ 1981 Sep. 1982 March Classes,

★ 1982 March VII Class,
క్లాసులు జూలై 6 నుండి ప్రారంభించబడును

★ స్కూలుకు పోవు విద్యార్థులకు, వారికి అనుకూలమైన వేళలలో క్లాసులు జరుపబడును.

Admissions from : 20-6-81

RESERVE YOUR SEAT IMMEDIATELY

— CORRESPONDENT —

**RAJU TUTORIALS**
Opp : Fish Market, Big Bazaar.
NELLORE.



రండి! ఆశీర్వదించండి మధురానుభూతిని పొందండి

ఫోన్ నెం. 294

# పూర్ణా లాడ్జి

వెజిటేరియన్ మీల్స్ (ఏర్ కండిషన్డ్)

ఆర్. ఆర్. స్ట్రీట్ - నెల్లూరు-1

- ప్రజల సౌకర్యముకొరకై వెలసింది "పూర్ణా"
- అంతులేని రుచి, కమ్మదనమునకు "పూర్ణా"
- శుభ్రతకు మారుపేరు "పూర్ణా"
- ఊటీనే మైమరపించే ఏ. సి. "పూర్ణా"
- సకల మర్యాదలకు "పూర్ణా"

ఫుల్ భోజనము (ఏ. సి.) రు. 3-50 ఫుల్ భోజనము పెరుగుతో రు. 3-00

- కె. పి. రావు బి. కాం.
మేనేజింగ్ పార్ట్‌నర్. పూర్ణా లాడ్జి


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)